మనం
గోదావరి జిల్లాలు
మంగళవారం | 28 | ఆగస్టు | 2018 | పేజీలు : 12

# 11వ ఫిజికల్ డైరెక్టర్ల జనరల్ బాడీ సమావేశం



కాకినాడ సిటీ, ఆగస్టు 27 (మనం న్యూస్):

జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం ఉదయం 11 గంటలకు అలుమిని ఆడిటోరియంలో అనుబంధ కళాశాలల 11వ ఫిజికల్ డైరెక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని స్పోర్ట్స్ కౌన్సిల్ విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం విచ్చేయగా గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొ వి.వి. సుబ్బారావు హాజరయ్యారు. యూనివర్శిటీ గేమ్స్, స్పోర్ట్స్ అడ్మిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రొ.జి.అబ్బయ్య సభకు అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ముందుగా ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జి.పి రాజు ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ నివేదికను స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి శ్యామ్‌కుమార్ ఇంటర్ యూనివర్శిటీ నివేదికను సభకు నివేదించారు. ఈ నేపథ్యంలో రెక్టార్ ప్రొ కె.పూర్ణానందం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులకు క్రీడల ద్వారా ఆరోగ్యం పెంపొందేలా ఫిజికల్ డైరెక్టర్లు చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్యం, క్రీడలపై ఆసక్తి కలిగించే బాధ్యత పూర్తిగా వ్యాయామ అధ్యాపకులదేనని, ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేలా శిక్షణ ఇవ్వాలని కోరారు. రిజిస్ట్రార్ ప్రొ వి.వి సుబ్బారావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించుటకు క్రెడిట్ పాయింట్స్ ఇచ్చేలా వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠ్య ప్రణాళికను రూపొందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం 2017-18 విద్యా సంవత్సరంలో ఛండీఘర్‌లోని పంజాబ్ యూనివర్శిటీలో నిర్వహించిన ఆలిండియా ఇంటర్ యూనివర్శిటీ రోలర్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో యూనివర్శిటీ తరపున పాల్గొని విజేతగా నిలిచి రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించిన ఎం.ఎస్.వి తేజశ్విను. అదే పోటీల్లో బంగారు పతకం సాధించిన ఆర్.అరుణ్‌కుమార్ తల్లిను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం, మెమెంటోతోపాటు నగదు బహుమతిని అతిథుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తూర్పు గోదావరి
వార్త
మంగళవారం 28 ఆగస్టు, 2018
8 పేజీలు

# క్రీడలద్వారా ఆరోగ్యం పెంపొందాలి: రెక్టార్



క్రీడాకారులను సత్కరిస్తున్న రెక్టార్, రిజిస్ట్రార్ తదితరులు

కాకినాడ సిటీ, ఆగస్టు 27, ప్రభాతవార్త:

ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు క్రీడలద్వారా ఆరోగ్యం పెంపొందించేలా ఫిజికల్ డైరెక్టర్లు చొరవ చూపాలని జేఎన్‌టీయూకే రెక్టార్ కె.పూర్ణానందం అన్నారు. వర్శిటీ అలుమ్ని ఆడిటోరియంలో అనుబంధ కళాశాలల 11వ ఫిజికల్ డైరెక్టర్ల జనరల్‌బాడీ సమావేశంలో స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెక్టార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యం, క్రీడలపై ఆసక్తి కలిగించే బాధ్యత వ్యాయామ అధ్యాపకులదేనన్నీ, ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేలా శిక్షణ ఇవ్వాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడానికి క్రెడిట్ పాయింట్లు ఇచ్చేలా వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠ్యప్రణాళికను రూపొందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఛండీగర్‌లోని పంజాబ్ యూనివర్శిటీలో జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్శిటీ రోలర్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో విజేతగా నిలిచి రెండు బంగారు, వెండి పతకం సాధించిన ఎంఎస్‌వి తేజస్వితోపాటు పోటీల్లో బంగారు పతకం సాధించిన ఆర్.అరుణ్‌కుమార్ తల్లిని శాలువాతో సత్కరించి ప్రసంశాపత్రం, మెమెంటో అందచేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ గేమ్స్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జి.అబ్బయ్య, ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ జీ.పి.రాజు, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జి.శ్యాంకుమార్, డైరెక్టర్లు, పలు విభాగాల అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.